


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక






ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 22 | శనివారం 25, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## ఇది నాకు కూడా

# కొత్తగానే ఉంది

- టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉందని వ్యాఖ్యలు
- వైసీపీ ఒక కిల్లర్ పార్టీ అని, వారి ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేయాలని సూచన
- దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం
- కార్యకర్తలే టీడీపీకి అధినేతలని, ప్రతి ఒక్కరూ నాయకుడిగా ఎదగాలని పిలుపు
- వైసీపీ విధ్వంసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని దిశానిర్దేశం




2లో


అమరావతి, ఏప్రిల్ 24 : "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ



## మే 4 ఫలితాల తర్వాత టీఎంసీ గూండాలకు దాక్కోవడానికి చోటు

# దొరకదు

- బెంగాల్ తొలి దశ పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారన్న మోదీ
- బీజేపీ ప్రభుత్వం వచ్చాక టీఎంసీ దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్ బయటకు తీస్తామన్న మోదీ
- తృణమూల్ కాంగ్రెస్ మహిళా వ్యతిరేకి అని ఆరోపణ


2లో


# సీఎం హామీపై దుష్ప్రచారం..

## ఫేక్ వీడియోలపై మంత్రి లోకేష్ సీరియస్ వార్నింగ్

- సీఎం చంద్రబాబు హామీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేష్
- బ్యాటరీ ఆటో హామీపై అసలు వాస్తవాలను వెల్లడించిన ప్రభుత్వం
- ఫేక్ వీడియోలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక




2లో


## ఏపీలో పంచాయతీరాజ్ వ్యవస్థ

# నూతన దిశగా ముందుకు

అమరావతి, ఏప్రిల్ 24 : ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ నూతన దిశగా ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు. గ్రామ స్వరాజ్యం దిశగా ఏపీ వేగంగా అడుగులు వేస్తోందని.. స్వయం ప్రతిపత్తితో


2లో




## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు

# హైకోర్టులో ఊరట

హైదరాబాద్, ఏప్రిల్ 24 : హైదరాబాద్‌లో 2011లో జరిగిన మిలీనియం మార్చ్ కేసుకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నమోదైన క్రిమినల్ కేసులను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో వారికి న్యాయపరంగా పెద్ద ఊరట లభించింది.



మిలీనియం మార్చ్ కేసు నేపథ్యం..

2011 మార్చిలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మిలీనియం మార్చ్ పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. ఈ నిరసన కార్యక్రమం సమయంలో కొన్ని మీడియా వాహనాలు,


మిగతా 2లో...


## వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం

# ప్రభుత్వానికి లేదు




2లో


అమరావతి, ఏప్రిల్ 24 : మాజీ సీఎం జగన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అంటే ఇష్టం లేని వారిని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరమూ ప్రభుత్వానికి లేదని తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రాజకీయం చేయాలనుకుంటే.. ముందు ఇంటిని చక్కబెట్టుకోవాలని హితవుపలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతలకు అసూయ ఎక్కువై, కడుపుమంటతో మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వ్యాఖ్యానించారు.

ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది.. చేసేది తామే అని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను, విశాఖను కబ్జా చేసి, ఎవరూ బతకలేకుండా ఆస్తులు

# పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పుత్తనవారిపల్లిలో ఘన వేడుకలు

## - జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించిన :తాసిల్దార్ పుల్లారెడ్డి




పుల్లంపేట ప్రజాసీమన్యూస్: పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి మరియు ప్రజాస్వామ్య బలోపేతం కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేసే ఈ కార్యక్రమానికి గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల తాసిల్దార్ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి వాటిని సమర్ధవంతంగా పరిష్కరించడంలో పంచాయతీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే గ్రామాలు నిజంగా అభివృద్ధి చెందుతాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాం" అని తెలిపారు. మాజీ సర్పంచ్ సుభాషిని సుబ్రహ్మణ్యం కూడా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని, పంచాయతీరాజ్ వ్యవస్థపై అవగాహన పెంచుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు .

# ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు





సిద్ధవటం( ప్రజా సీమ) : నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ను సిద్ధవటం మండల టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఒంటిమిట్టలోతన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానని ఏదైనా గ్రామాల్లో సమస్యలు తలెత్తితే పరిష్కర కొరకు తమ దృష్టికి తీసుకురావాలని మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేసి గ్రామాలు ప్రశాంతత వాతావరణంలో ఉండేటట్లు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు సింగిల్ విండో అధ్యక్షుడు దశరథ నాయుడు, నిత్య పూజేశ్వర కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య, టిడిపి యువ నేతలు ప్రతాప్ నాయుడు, నరసింహారెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు

# రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో సమస్యలను అధిగమించేందుకు చర్యలు


## - అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ ఉమామహేశ్వరి స్పష్టం
## - మదనపల్లెలో మెగా అవగాహన సదస్సు విజయవంతం




మదనపల్లె (ప్రజా సీమ) : రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం మదనపల్లెలో శుక్రవారం మెగా అవగాహన కార్యక్రమం జరిగింది. మదనపల్లె జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ ఉమా మహేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన మెగా అవగాహన కార్యక్రమానికి మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి,పీలేరు సబ్ రిజిస్ట్రార్ శివ కుమారి,వాల్మీకిపురం సబ్ రిజిస్ట్రార్ స్వరూప్,బి.కొత్తకోట సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన దస్తావేజు రైటర్లు,రియల్టర్లు,డెవలపర్లు,రిజిస్ట్రేషన్ కొరకు వచ్చే సాధారణ ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువచ్చారు.అయితే రిజిస్ట్రేషన్ల సంఖ్యను మరింతగా పెంచి ప్రభుత్వానికి ఆదాయ వనరులను పెంచడానికి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ప్రస్తుతం రిజిస్ట్రేషన్ స్లాట్లను రోజుకు 78 నుండి 117 స్లాట్లకు పెంచడాన్ని స్వాగతించడం జరిగింది.ఈ అవకాశం అందుబాటులోకి రావడం వలన ప్రజలకు సౌకర్యంగా ఉందన్నారు.మార్కెట్ వాల్యూ పెంపుపైన స్థానిక పట్టణ మరియు గ్రామీణ పరిస్థితులను పరిగణనలోనికి తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా మదనపల్లె పట్టణ శివారు ప్రాంతాల్లో వాల్యుయేషన్ పెంపుకు అంగీకరిస్తూనే గ్రామీణ ప్రాంతాల వాల్యుయేషన్ పెద్ద మొత్తంలో చూపటం వల్ల రైతులు,ప్రజలు ఇబ్బందులను ఎకరువు పెట్టారు.అదేవిధంగా రెవిన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతో ప్రజల రిజిస్ట్రేషన్ల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తే రిజిస్ట్రేషన్లు మరిన్ని జరిగే అవకాశాలు ఉంటాయన్నారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే మెగా అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇందులో రెవెన్యూ సమస్యలు,రిజిస్ట్రేషన్ సమస్యలు,డాక్యుమెంట్ రైటర్లు లేవనెత్తిన అంశాలు,మార్కెట్ వాల్యూ పెంపుపై అభ్యంతరాలు,గ్రామీణ మరియు పట్టణ ప్రాంత సరిహద్దులలో మార్కెట్ వాల్యూ ఇబ్బందులు,డాక్యుమెంట్ రైటర్లు,ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం


## - హాజరైన పుదుచ్చేరి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ప్రవీణ్



కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు శుక్రవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు జే.ఎన్.టి.యూ అనంతపురం వారి సహకారంతో ఆధునిక డేటా సాధనాలతో దృశ్యీకరణ ఆధారంగా ముందస్తు విశ్లేషణ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ఐదు రోజుల పాటు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,పుదుచ్చేరి,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ ఆర్.ప్రవీణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో డేటా విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆ డేటాను అర్థం చేసుకోవడం మరియు సరైన నిర్ణయాలు తీసుకోవడం చాలా అవసరమన్నారు.డేటాను గ్రాఫ్‌లు,చార్ట్లు వంటి దృశ్య రూపంలో చూపించడం వల్ల క్లిష్టమైన సమాచారాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చునన్నారు.ప్రెడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా గత డేటాను విశ్లేషించి భవిష్యత్తులో జరిగే పరిణామాలను ముందుగానే అంచనా వేయవచ్చునన్నారు.ఇది వ్యాపారం,విద్య,ఆరోగ్యం వంటి అనేక రంగాలలో ప్రణాళికలు రూపొందించడంలో మరియు సమస్యలను ముందుగానే గుర్తించడంలో ఉపయోగపడుతుందన్నారు.ఆధునిక డేటా టూల్స్ అయిన పవర్ బి.ఐ,పైథాన్,ట్యాబ్లు వంటి సాధనాలను ఉపయోగించడం ద్వారా విశ్లేషణ వేగవంతంగా ఖచ్చితంగా మరియు ప్రభావవంతంగా ఉంటుందన్నారు.ఈ సాధనాలను ఉపయోగించడం ద్వారా విద్యారంగంలో బోధన మరింత సమర్థవంతంగా మార్చి,విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అంతేకాకుండా ఐటీ,ఫైనాన్స్,హెల్త్‌కేర్,ఈ-కామర్స్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అధ్యాపకులు తమ బోధనా విధానాలను మరింత ఆధునికంగా మార్చుకొని,వారు నేర్చుకున్న విషయాలను విద్యార్థులకు ప్రాక్టికల్‌గా బోధించడం ద్వారా వారి అవగాహనను పెంచుకొని,పరిశోధన మరియు ప్రాజెక్టులలో కొత్త అవకాశాలను అన్వేషించగలరన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ,కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.నిర్మల దేవి,తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.రాజేష్,మైక్రోసాఫ్ట్ ఎడ్యుకేటర్ ట్రైనర్,ఆశు దేవ్,బెంగళూరు మరియు 50 మందికిపైగా అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు









సిద్ధవటం (ప్రజా సీమ ) : స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో 23 వ తేదీన స్నాతకోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించామని పాఠశాల ఏవో వెంకటేష్ తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగా డాక్టర్ వీర సుదర్శన రెడ్డి,ప్రిన్సిపల్ ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ కడప వారు విచ్చేశారు. వీరు మాట్లాడుతూ మనసు,హృదయం,శరీరం ఈ మూడింటిని కేంద్రీకృతం చేసి విద్యను అభ్యసిస్తే మంచి ఉన్నతిని సాధించవచ్చునని ఈ మూడింటిని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.అలాగే ఈ పాఠశాల లో క్రమశిక్షణ మెండుగా ఉందని విద్యార్థుల చేతిరాత చాలా బాగుందని,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేతిరాత గ్యాలరీని వీక్షించామని చాలా బాగుందని ఇలాంటి మంచి స్కిల్స్ నేర్పించడం సంతోషదాయకమని తెలియజేశారు.ఈ పాఠశాలలో కార్పొరేటుకు దీటుగా2వ తరగతి నుండే ఐఐటి బోధించడం, ఏఐ టెక్నాలజీతో డిజిటల్ తరగతుల నిర్వహించడం,గ్రామీన ప్రాంత ప్రజలకు అందించడం చాలా సంతోషమని అలాగే కాలానికి అనుగుణంగా నేటి సమాజంలో పిల్లలకు అవసరమైన అన్ని సౌకర్యలను అందిస్తున్న పాఠశాల యాజమాన్యశీను వారు అభినందిచారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ నేటి సమాజం లొ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి విద్యను బోధించాలో చర్చించుకుని నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తామని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐఐటి కాలిగ్రఫీ మొదలైన రంగాల్లో విద్యార్థులు నేషనల్ లెవెల్, డిస్టిక్ లెవెల్, జోనల్ లెవెల్ లో 27 బహుమతులు మన విద్యార్థులు సాధించారని వారు తెలియజేశారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని రంగాలలో మా విద్యార్థులు రాణిస్తున్నారని, అందుకు నిదర్శనం ఈ ఏడాది సాధించినటువంటి ఘనమైన ఫలితాలే దీనికి నిదర్శనం అని తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ శ్రీమతి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా సెల్ఫోన్ ఇవ్వకుండా వారివి చదువు పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను క్రమశిక్షణతో సాంప్రదాయ బద్దంగా పెంచాలని అప్పుడే విద్యార్థులు మంచి అభివృద్ధిలోకి వస్తారని తెలియజేశారు. అలాగే ఈ పాఠశాల యందు ప్రతి తరగతి యందు పరిమిత సంఖ్యలో విద్యార్థులు ఉంటారని వారు తెలిపారు.అనంతరం విద్యార్థులు వారు పొందిన బహుమతులను ముఖ్య అతిథులు డాక్టర్ వీర సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు అలాగేఖఖ+, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ మెమొంటోస్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా వారి తల్లిదండ్రులతో కలిసి అందుకున్నారు. చివరిగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమలు చూపరులను ఎంతగాను ఆకోట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్స్ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి షరీఫ్,శిల్ప, అక్షర స్కూల్ కరస్పాండెంట్ బాబు, ఎస్పీ బీవీడీ సభ హై స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన మరియు తెలుగు సినిమా యాక్టర్ పొదిలి వెంకటేష్ విద్యార్థినీ విద్యార్థుల , మరియు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నైతిక విలువల విద్యను అందించాలి

## - మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:నైతిక విలువలతో కూడిన విద్యను విధ్యార్థులకు అందించాలని మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక విజయ భారతి పాఠశాల కాన్వకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, గండిక్షేత్రం వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు మురళి కిషోర్, ఉపాధ్యక్షుడు బైరిశెట్టి గంగాధర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ లు పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సామాజిక, సేవాగుణం కలిగి.. మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యనే అన్నిటికీ మూలమని, తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కరస్పాండెంట్ మేడా ప్రదీప్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికేట్, మెడల్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి ఆది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామ సభలో పాల్గొన్న : టిడిపి మండల ఇన్చార్జ్ చంద్రశేఖర్ నాయుడు




పుల్లంపేట ప్రజా సీమ న్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండలలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా టి.కమ్మ వల్లి మరియు రెడ్డివల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు,టి కమ్మవల్లి ప్రత్యేక అధికారి మరియు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పంచాయతీ ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరించిన మండల వ్యవసాయ అధికారి యస్. ప్రవీణ్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజలందరిదని పేర్కొన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థ సక్రమంగా జరిగేలా ప్రతి గ్రామస్థుడు బాధ్యత వహించాలని సూచించారు. అలాగే గ్రామాలలో నిర్వహించే స్వచ్ఛ రథాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టి.డి.పి. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ, గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేదా ఇతర సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రయోజనం పొందాలని, రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేయించి అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ మౌనిక మాట్లాడుతూ, ప్రజల సహకారంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను వినియోగించి పంచాయతీని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక రైతులు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.

# మా భూమి మాకు కేటాయించండి సారూ...




పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: అన్యాక్రాంతం కాకుండా తమ భూమిని తమకు కేటాయించాలని రాజంపేటకు చెందిన పలువురు దళితులు శుక్రవారం పుల్లంపేట తహసీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లంపేట మండల పరిధిలోని టీ.కమ్మ వల్లె గ్రామపంచాయతీలో గల కృష్ణం పల్లె అరుంధతి వాడలో తమకు వారసత్వంగా వస్తున్న తమ పూర్వీకుల స్థలాన్ని ఇతరులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జీవనోపాధి నిమిత్తం తాము రాజంపేట మండలంలో స్థిరపడ్డామని తెలిపారు. తమ తాతల కాలం నాటి ఆ భూమికి తాము, తమ పిల్లలు వారసులుగా ఉన్నామని, ఎటువంటి సంబంధం లేని బయట వ్యక్తులు స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని తమ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వెలగచర్ల శివయ్య, జిల్లా నాయకులు మందా శివయ్య, మండల అధ్యక్షులు బాలిపోగు సుబ్బయ్య, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సి శేఖర్, రాజంపేట ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్, సుధాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



కలకడ(ప్రజా సీమ) : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కలకడ ఎంపీడీవో భాను ప్రసాద్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు (పిడిఓలు), ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాధాన్యత, గ్రామీణ అభివృద్ధిలో దాని పాత్ర, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. గ్రామపంచాయతీల్లో ప్రతిరోజూ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లను గుర్తించి వారిని మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాను ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# హ్యూమన్ రైట్స్ అధ్యక్షునిగా దివాకర్ రెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ వేంపల్లె మండల అధ్యక్షునిగా వల్లూరు దివాకర్ రెడ్డి నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షుడు నందం నర్సింహారావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలపై కఠినంగా పోరాడుతామని వెల్లడించారు. గ్రామస్థాయిలో ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అక్రమాలు, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టతనిచ్చారు. బాధితుల పక్షాన నిలబడి తమకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తామని వివరించారు.

# మే 9న మదనపల్లెలో శ్రీ హనుమాన్ శోభాయాత్ర

## - ఎస్పీ అనుమతి కోరిన శ్రీరామ్ చినబాబు,హిందూ చైతన్య వేదిక





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో మే 9,2026న హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ హనుమాన్ శోభాయాత్రకుగాను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అనుమతి కోరారు. ఈ మేరకు ఎస్పీని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్చినబాబు,బండి బాలాజీ,జర్మన్ రాజు, సుబ్బారెడ్డి,ఎనుగొండ మధు,దారం అనిత,ప్రభు కురబ గౌడ్,మహబూబ్ ఖాన్,అనంత పద్మనాభం,శ్రీకాంత్ తదితరులు యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని అందజేసి అనుమతులు మంజూరు చేయాలన్నారు. దీనిపై ఎస్పీ మాట్లాడుతూ యాత్రకు ఎటువంటి అభ్యంతరము లేదని అయితే పోలీసులు ఇచ్చిన రూట్ మ్యాప్ ప్రకారమే నిర్వాహకులు ఈ యాత్రను కొనసాగించాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే మత ఘర్షణలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని పోలీసులు,నిర్వాహకులు సమన్వయంతో శోభాయాత్రను పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది మదనపల్లి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఎంతో వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అని,అదేస్ఫూర్తితో ఈ ఏడాది సైతం ఈ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులు సైతం ఈ శోభాయాత్రలో పాల్గొని మతసామరస్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. శోభాయాత్ర కు అనుమతులు మంజూరు చేసిన జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# దగ్గు మాత్రమే టి. బి. వ్యాధి లక్షణం కాదు

## - డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ.



పీలేరు(ప్రజా సీమ) : దగ్గు మాత్రమే టి. బి (క్షయ )వ్యాధి లక్షణం కాదని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి ఆదేశాల మేరకు టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమం లో భాగంగా మండలం లోని సత్యాపురం లోని అంగన్వాడీ కేంద్రంలో టి. బి. రహిత భారత్ పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు దగ్గు ఒక్కటి మాత్రమే టి. బి వ్యాధి లక్షణం కాదని రోజూ సాయంత్రం వేళ జ్వరం రావడం, గల్ల తో కూడిన దగ్గు, ఒక్కోసారి గల్ల లో రక్తం కనపడుట, అలసట, నీరసం, రాత్రి వేళ చమటలు పట్టుట, బరువు తగ్గుతాఉండటం, ఛాతిలో నొప్పి, ఆకలి లేక పోవడం, సారీరక ఆరోగ్యములో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగం లో గుల్లలు, వాపు రావడం, గతం లో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఇవన్నీటీలో ఏవి కనిపించినా క్షయ వ్యాధి అని అనుమానించి దగ్గర లోని ప్రభుత్వ అస్పటల్ లో గల్ల పరీక్షలు, ఛాతి ఎక్సరే తీయించుకోవాలి. ఇప్పుడు టి. బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 104సేవలలో కూడా గ్రామాల్లో అక్కడికి అక్కడే అనుమానిత రోగులకు ఛాతి ఎక్సరేలు తీయడం జరుగుచున్నది. టి. బి. వ్యాధి నిర్ధారణ కొరకు చేసే ప్రతీ పరీక్షలు పూర్తిగా ఉచితంగా అన్నీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో చేస్తారు. అలాగే వ్యాధి నిర్ధారణ ఐతే ఆరు నెలల పాటు మందులు పూర్తిగా ఉచితంగా డాట్స్ ద్వారా ఇస్తారు. రొగులు సమత్తుల ఆహారం తీసుకోవడానికి పి. ఎమ్. పోషన్ అభియాన్ పథకం ద్వారా నెలకు వెయ్యి రూపాయలు వారి ఖాతా లో ఆరు నెలలపాటు వేస్తారు. అంతేకాక దాతల ద్వారా కూడా పౌష్టిక ఆహారము అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతీ నెల క్రమం తప్పని ఫాలోఅప్ చేసుకొని పూర్తి ఆరోగ్య వశీతులుగా ఉండవచ్చు అన్నారు. ఈ వ్యాధి పట్ల సమాజం లోని సామాజిక కలంకమును పారద్రోలి అందరమూ టి. బి లేని సమాజ స్థాపన లక్ష్యం సాధనకు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యత మరియు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ ఎలా ఉపయోగించాలి, ఎక్కడ అందుబాటులో ఉంటాయి అనే వాటిపై మరియు పి. ఎమ్. రహత్ పథకం పై అవగాహనా కల్పించి కరపత్రాలు, ఓ. ఆర్. ఎస్. పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సీనియర్ ఏ. ఎన్. ఎమ్. నఫీసా, ఆశా కార్యకర్త యశోద, అంగన్వాడీ టీచర్ ఆవని, సంపూర్ణ, తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా పోర్డ్ లలితమ్మ మనువడు హర్విన్ పుట్టినరోజు వేడుకలు

## - చైతన్య చిన్నారులు,వృద్ధులకు అల్పాహారం వితరణ




మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు శుక్రవారం పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మనవడు హర్విన్ పుట్టినరోజుని పురస్కరించుకొని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించి పిల్లలతో వారి విలువైన సమయాన్ని కేటాయించారు. అలాగే ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పోషకాహార విలువలతో కూడిన అల్పాహార వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లలితమ్మ తమ కుటుంబ సభ్యులతో కలసి పిల్లల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచిపట్టారు. సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ పోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లలితమ్మ చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వారి మనవడు హర్విన్ జన్మదిన వేడుకలను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో జరుపుకోవడం,పిల్లలకు ఇష్టమైన అల్పాహారాన్ని అందించినందుకు హర్విన్,వారి తల్లిదండ్రులు చిరంజీవి,సౌజన్యకి భగ వంతుని ఆశీర్వాదాలు,ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,సంస్థ జ్ఞాపికను అందజేశారు. జల్లా లలితమ్మ మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ముత్తు ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులు,వయోవృద్ధు మధ్య తన మనవడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. వయో వృద్ధులు,కల్మషం ఎరుగని చిన్నారుల ఆశీస్సులు హర్విన్ కు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఆనందన్,హెచ్.ఎం గిరిజమ్మాల్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవు

## - ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

సిద్ధవటం (ప్రజా సీమ) : ఒంటిమిట్ట సిద్ధవటం నందలూరు మండలాలలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు ప్రతి ఒక్కరికి లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని నేషనల్ హైవే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని శాంతి భద్రతలకు భంగం కల్పిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.



ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819


# దాడి ఘటనపై దర్యాప్తు వేగవంతం

**- త్వరలో నిందితుల వివరాలు వెల్లడి - ఏఎస్పీ మనోజ్ హెగ్డే**



ఒంటిమిట్ట(ప్రజా సీమ) : వైయస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట హరిజనవాడకు చెందిన యువకుడు అశ్వర్ధన్‌పై ఇటీవల జరిగిన దాడి ఘటన మండలంలో కలకలం రేపింది. ఈ కేసు దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట ఏఎస్పీ మనోజ్ హెగ్డే శుక్రవారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి కేసు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం బాధితుడు అశ్వర్ధన్‌ను కలుసుకుని ఆయనకు జరిగిన గాయాలను పరిశీలించారు. అలాగే బాధితుడి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకుని, అవసరమైన వైద్య సహాయం అందుతున్నదా అని విచారించారు. దర్యాప్తు పురోగతిపై మీడియాతో మాట్లాడిన ఏఎస్పీ మనోజ్ హెగ్డే, కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వేగంగా విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఘటనకు బాధ్యులైన నిందితులను త్వరలోనే గుర్తించి, వారిని మీడియా ఎదుట హాజరుపరచి పూర్తి వివరాలను వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాసులు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి విశేష స్పందన

**- వైద్య పరీక్షలు నిర్వహించిన ప్రముఖ డాక్టర్ సంహిత**

**- హాజరైన 50 మంది సంతానలేమి జంటలు**




మదనపల్లె (ప్రజా సీమ) : పిల్లలు లేని దంపతులకు చెన్నైలోని ప్రముఖ వైద్యశాల ప్రశాంత్ ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. డాక్టర్ సంహిత ఆధ్వర్యంలో హాజరైన బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మదనపల్లి పట్టణంలోని సొసైటీ కాలనీ, శ్రీ మారుతి హెల్త్ హోమ్ వద్ద ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రతినెల పిల్లలు లేని స్త్రీలకు ఐయూఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ, ఐఎంఎస్ఐ వంటి పద్ధతిలో ద్వారా వీర్య కణాలు, అండాలను నిల్వ చేసుకునే సదుపాయం ద్వారా చికిత్సలు అందించి సంతానం కలిగేలా ప్రయత్నం చేసేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అండాల సంఖ్య తక్కువగా ఉన్న వారికి చికిత్స, గర్భసంచిలో అండాశయంలో కణితులు, ట్యూబ్స్ మూసుకుపోవుటకు చికిత్స, జెనెటిక్ స్క్రీనింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక పురుషులకు సంబంధించి ఆండ్రాలజీ, సెక్స్ సామర్థ్యం పెంపుదల, వీర్యకణాల సంఖ్య లేకుండా ఉండు వారికి చికిత్స, 40ఎక్స్ మైక్రోస్కోప్ ద్వారా వృషణాల బయాస్పి, వేరికొసెల్ సర్జరీ, కారియోటైపింగ్ వంటి మెరుగైన చికిత్సలు అందించి సంతానం కలిగేలా ప్రయత్నం చేశారు. ప్రత్యేక వైద్య నిపుణుల ఉచిత ఓపి, కన్సల్టేషన్, ఉచిత స్కానింగ్, ఉచిత వీర్య పరీక్షలు, అన్నిరకముల ఐవీఎఫ్ ప్యాకేజీలపై ప్రత్యేక డిస్కౌంట్, ఫెర్టిలిటీ కౌన్సిలింగ్ ( సంతాన సమస్యలకు)వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ సంహిత చెప్పారు. ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరమును చెన్నైలోని ప్రశాంత్ ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. ప్రతి నెల సంతానం లేని దంపతులకు తమ వైద్యశాల వద్ద ఉచితంగా చికిత్సలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు

**- జయప్రదం చేయాలని ఆలయ కమిటి అధ్యక్షులు నవీన్ చౌదరి పిలుపు**





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె పట్టణం నందు వెలసిన ప్రసిద్ధ పురాతన పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభ మయ్యాయి. శుక్రవారం మొదలైన ఈ వేడుకలు మే నెల 5వ తేదీ వరకు జరుగనున్నాయని ఆలయ కమిటి సభ్యులతో కలసి అధ్యక్షులు నవీన్ కుమార్ చౌదరి తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయంలో ఉదయం తిరుమంజన సేవ, సాయంత్రం విశ్వక్శేనుడు ఆరాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీవారు ఊరేగనున్నారు. కావున పుర ప్రజలు, శ్రీవారి భక్తులు, పెద్దఎత్తున స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకుని కృపకటాక్షానికి పాత్రులుకావాలని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులతో కలసి అధ్యక్షులు నవీన్ కుమార్ చౌదరి కోరారు. ప్రతి ఏటా అనవాయితీగా జరిగే ఈ బ్రహ్మోత్సవ వేడుకలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, పెద్దఎత్తున శ్రీవారి భక్తులు వేడుకల్లో పాల్గొని దైవభక్తిని చాటిచెప్పాలని ఆలయ కమిటీ కోరింది.

# దినసరి సంతలో అక్రమ షెడ్లకు విద్యుత్ కనెక్షన్లు ఎలా ఇచ్చారు..?

**- బహుజన యువసేన నాయకుల సూటి ప్రశ్న - ఏ.ఇ.కి వినతిపత్రం సమర్పణ**



మదనపల్లె (ప్రజా సీమ) : మున్సిపాలిటీ పరిధిలోని సంత మార్కెట్ (సంత ప్లేస్) ప్రభుత్వ స్థలంలో వెలసిన అనధికార షెడ్లకు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంపై బహుజన యువసేన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. శుక్రవారం మదనపల్లె డివిజనల్ ఇంజనీర్ డి.ఈ కార్యాలయానికి చేరుకున్న నాయకులు డి.ఈ అందుబాటులో లేకపోవడంతో ఏ.ఇ ఉతన్నకి వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ తీరుపై మండిపడ్డారు. మున్సిపాలిటీ నుండి ఎలాంటి ప్లాన్ అప్రూవల్, డోర్ నంబర్లు లేని తాత్కాలిక షెడ్లకు మీటర్లు ఎలా కేటాయిస్తారన్నారు. సాధారణ పౌరుడు కనెక్షన్ కావాలంటే రిజిస్ట్రేషన్ పత్రాలు, టాక్స్ రశీదులు అడిగే అధికారులు, ఇక్కడ ఏ ప్రాతిపదికన కనెక్షన్లు ఇచ్చారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ (క్షేత్రస్థాయి పరిశీలన) చేయకుండానే కనెక్షన్లు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏమిటి, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను విద్యుత్ శాఖ ప్రోత్సహించడం సిగ్గుచేటు, వెంటనే ఆ అక్రమ కనెక్షన్లను తొలగించాలన్నారు. తప్పుడు పత్రాలతో లేదా పత్రాలు లేకుండా కనెక్షన్లు ఇచ్చిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అక్రమ కట్టడాలకు విద్యుత్ సరఫరాను తక్షణమే నిలిపివేయాలని, ఈ అక్రమ కనెక్షన్ల వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి వారం రోజుల్లోగా చర్యలు తీసుకోకపోతే, బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అవసరమైతే ఈ విషయాన్ని లోకాయుక్త దృష్టికి తీసుకెళ్తామని పునీత్ కుమార్ హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట (ప్రజా సీమ) :ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి చమర్తి జగన్ మోహన్ రాజు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చమర్తి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తున్నామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు . అంతకుముందు భూ సమస్యలు, పెన్షన్స్ , డ్రైనేజ్ , పక్కా ఇళ్ళపై తదితర అంశాలపై ప్రజల నుంచి అర్జీలను చమర్తి జగన్ మోహన్ రాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన పసుపు జెండా ఎగరాలి

**-గత ప్రభుత్వ వైకాపా అరాచకాలను ఎండగడతాం**

**-నందలూరు తెలుగు తమ్ముళ్లకు దిశా నిర్దేశం**

**-తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**





నందలూరు(ప్రజా సీమ) : గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ మేడా సోదరులు, ఇతర వైసీపీ నాయకుల భూ ఆక్రమణలు, అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు నందలూరు మండలం నందు పర్యటిస్తూ మండల పార్టీ స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చేదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని పార్టీ శ్రేణులకు చమర్తి సూచించారు. మండల మరియు గ్రామస్థాయిలో నాయకుల మధ్య సఖ్యత అవసరమని, అప్పుడే పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలమన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన తాను అండగా ఉంటానని చమర్తి భరోసానిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, అభివృద్ధి సంక్షేమాలను రెండు కల్లుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, సింగల్ విండో చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బారాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్, మాజీ సర్పంచులు జంబు సూర్యనారాయణ, మోడపోతుల రాము, చుక్క యానాది, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, అన్ని గ్రామాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇన్చార్జులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

**సిద్ధవటం ఎస్సై హారిక**



సిద్ధవటం ( ప్రజా సీమ) :ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ద్విచక్ర వాహనదారులకు మండల ఎస్సై హారిక తెలిపారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్ఐ హారిక విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ హెల్మెట్ ధరించి ఉండాలని ప్రమాదాలు అరికట్టేందుకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ద్విచక్ర వాహనదారులకు తెలిపారు నిబంధనలు వ్యతిరేకిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎస్సై హారిక హెచ్చరించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# ఘనంగా రాంకో సిమెంట్స్ వ్యవస్థాపకుడు పి ఏ సి రామస్వామి రాజా జయంతి

**-పాల్గొన్న ఎం ఎల్ ఏ శ్రీరాం తాతయ్య**

జగ్గయ్యపేట:ఏప్రెల్ 24, : జగ్గయ్యపేట పట్టణంలో ది రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు పి.ఎ.సి రామ సామి రాజా 132 వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు వీరి సోదరుడు యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రామస్వామి రాజా వారి చిత్ర పటాన్ని ఊరేగింపుగా రాంకో ఫ్యాక్టరీ నుండి బయలుదేరి జగ్గయ్యపేట పట్టణం లో ఊరేగింపుగా ఉత్సవాలు నిర్వహించి పేదలకు వస్త్ర దానం అన్న దానం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలి : డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలని కూటమి ప్రభుత్వానికి ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పరం చేయడం ద్వారా ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. సంబంధిత ఆసుపత్రుల్లో రోగులు ఉచిత వైద్యానికి నోచుకోరని వెల్లడించారు. మాజీ సిఎం ఎన్టీఆర్ ఆ విధానానికి వ్యతిరేకమన్నారు. వీటి నిర్వహణకు ప్రభుత్వం వద్ద నిధులు లేవని ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు కేవలం సాకు మాత్రమే అన్నారు. అలాగే వీటి నిర్వహణ బాధ్యత ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# ప్రజల దృష్టిని మళ్లించేందుకు నీచ రాజకీయాలు

## - దమ్ముంటే వైఎస్ జగన్ పై నేరుగా యుద్ధం చేయగలవా?

## - సిఎం చంద్రబాబుపై సతీష్ రెడ్డి నిప్పులు



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దృష్టి మళ్లించేందుకు టిడిపి కూటమి నాయకులు నీచ, చిల్లర రాజకీయాలకు తెర లేపారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలు తప్పుడు విధానాల అజెండాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పెద్ద దస్తగిరి ని హత్య చేయాల్సిన అవసరం వైసిపి నేత నిత్యానంద రెడ్డికీ ఏముందని ప్రశ్నించారు. పెద్ద దస్తగిరి కుమారుడు చాలా క్లియర్ గా పోలిసులకు ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదు పట్టించుకోకుండా ఈనాడు నీచ కథనాలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. ఎల్లో పత్రికలు ఎక్కడ పోతున్నాయి.. ఏమి రాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లింక్ పెడుతూ తప్పుడు కథనాలు అల్లుతున్నారన్నారు. వయసు పెరిగే కొద్దీ చంద్రబాబు నీచంగా మాట్లాడుతున్నట్లు తెలిపారు. మాట్లాడే సమయంలో తన హోదా, స్థాయి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడానికి చంద్రబాబుకు సిగ్గు లేదా! అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలెంటి? ఎన్నికల తర్వాత చేస్తుందేంటి అని సూటిగా సమాధానం చెప్పాలన్నారు. రాజధాని ముసుగులో చంద్రబాబు ప్రజాధనాన్ని దోచుకుంటున్నట్లు ఆరోపించారు. మావిగన్ ఉపయోగాలు, జగన్ విజన్ ప్రజల్లోకి స్పష్టంగా వెళ్లిందన్నారు. చంద్రబాబు తప్పులు, ఆ దేవుడు లెక్కిస్తున్నాడని అన్నారు. ఇకనైనా టిడిపి మంత్రులు చౌకబారు ప్రకటనలు మానుకోవాలన్నారు.

# పామర్రులో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు





(ప్రజా సీమ) ఏప్రిల్ 24:(పామర్రు): గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రజలు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలు బలపడితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించబడుతున్న ఏడు ఆన్‌లైన్ మాడ్యూల్స్‌కు సంబంధించిన ప్రత్యేక పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ మాడ్యూల్స్ ద్వారా గ్రామ పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మారుతుందని తెలిపారు. కృష్ణా జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, స్థానిక అధికారులు, సీనియర్ నాయకులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

# అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

(ప్రజా సీమ) ఏప్రిల్ 24(గుడివాడ):స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో దీవిస్ లాబొరేటరీస్ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 30 మంది ఎం.ఎస్.సి కెమిస్ట్రీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా వారిలో 15 మందిని దీవిస్ లాబొరేటరీస్ వారు ఉద్యోగాలకు ఎంపిక చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ సందర్భముగా కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.ఎస్.సి కెమిస్ట్రీ విభాగాధిపతి కె. సుభాషిని, ప్లేస్ మెంట్ ఆఫీసర్ వి.నాగేంద్ర కుమార్, మరియు దీవిస్ లాబొరేటరీస్ హ్యూమన్ రిసోర్స్ మనగేర్స్ పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు జాయినింగ్ లెటర్స్ అందచేసి వారిని అభినందించారు.

# మామిడి,పచ్చిమిరపకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

## - కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి డిమాండ్





మదనపల్లె (ప్రజా సీమ) : మామిడి,పచ్చిమిరప పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం అన్నమయ్య జిల్లా,పుంగనూరు నియోజకవర్గం ఎల్లారుబైలు,చంద్రమాకులపల్లెలో కాంగ్రెస్ నాయకులు మంగూ నాయక్,దారా పారేసీలతో కలిసి ఆయన పర్యటించారు.ఇందులో భాగంగా రైతులతో ఆయన మమేకమయ్యారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏపీసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రైతుల సాధకబాధలు తెలుసుకుంటున్నామన్నారు.ప్రస్తుతం అన్నిపంటలకు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని,అయితే పండించిన పంటలకు సరైన గిట్టుబాటు లభించడం లేదని,దీంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జిల్లాలో పచ్చిమిర్చి,మామిడి పంటల దిగుబడి అధికంగా ఉందని,వాటికి సరైన గిట్టుబాటు ధరలు లేవన్నారు.ప్రస్తుతం పచ్చిమిర్చి కిలో రూ.20 నుండి 25 వరకు మాత్రమే పలుకుతోందని,కనీసం కిలో పచ్చిమిరపకాయల ధర రూ.50 నుండి 60 వరకు పలికితే రైతులకు మేలు జరుగుతుందన్నారు.వ్యవసాయానికి పూర్వ వైభవం రావాలంటే,రైతులకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని,రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సుబ్బారెడ్డి,పృథ్వీ,గంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





రాజంపేట (ప్రజా సీమ) :పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య కారణాలతో 24 మంది దరఖాస్తు చేసుకోగా మంజూరైన 23,00,00 చెక్కులను బాధితులకు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు . అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ల కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటించని పక్షంలో కఠిన చర్యలు

## - గుడివాడలో బాణసంచా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఎం. నవీన్







గుడివాడ: ఏప్రిల్ 24, 2026 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి బాణసంచా విక్రయ కేంద్రంలో తప్పనిసరిగా అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ విక్రయదారులను హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఉదయం గుడివాడ పట్టణంలోని పలు బాణసంచా విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లాయిపాలెంలో గుడివాడ-బంటుమిల్లి రహదారిలో ఉన్న వినాయక క్రాకర్స్ మార్ట్, లక్ష్మి శ్రీనివాస ఫైర్ వర్క్స్ షాపులను రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని బాణసంచా నిల్వలు, విక్రయాల సరళి, భద్రతా ఏర్పాట్లను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై యజమానులతో మాట్లాడి, అగ్నిమాపక భద్రతా పరికరాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగ విధానాన్ని ప్రదర్శించాలని సూచించగా, దుకాణ యజమానులు ఆచరణాత్మకంగా చూపించారు. అదేవిధంగా ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్ సిస్టమ్ పనితీరును కూడా పరిశీలించారు. హీట్ డిటెక్టర్ బల్బుకు నిప్పు అంటించగా, వెంటనే స్పందించి బల్బు పగిలి పైపుల ద్వారా నీరు చిమ్మడంతో వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఎల్లప్పుడూ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తరచూ తనిఖీలు నిర్వహించాలని గుడివాడ ఆర్డీఓ, తహసీల్దార్లను ఆదేశించారు. అగ్నిమాపక భద్రతా సదుపాయాలు లేని గదుల్లో టపాసులను ఎట్టి పరిస్థితుల్లో నిల్వ చేయవద్దన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# ఆరోగ్యం

## మీరు ఎంతకాలం బతుకుతారో ఇలా తెలుసుకోవచ్చు





మన వేళ్ల గోళ్లలోనే మొత్తం మన జీవిత రహస్యం దాగి ఉందని మీకు తెలుసా? మీ వేలి గోళ్లు ఎంత వేగంగా పెరుగుతాయో దాని ఆధారంగా మీ జీవితకాలం అంచనా వేయవచ్చని హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో జన్యుశాస్త్రంలో నిపుణుడు డాక్టర్ డేవిడ్ సింక్లైర్ తెలిపారు. మన శరీరం కొత్త, ఆరోగ్యకరమైన కణాలను ఉత్పత్తి చేసే రేటుకు గోళ్ల ఆరోగ్యం కీలక సూచిక అని తెలిపారు. ఇది ఎంత త్వరగా జరిగితే, వయస్సు సంబంధిత క్షీణత నుండి మనం రక్షించబడే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఓ పాడ్ కాస్ట్ లో డేవిడ్ మాట్లాడుతూ..మీ గోళ్ల పెరుగుదల రేటు మీరు వృద్ధాప్యం అవుతున్నారా లేదా అనేదానికి సంకేతమని తెలిపారు. 1979లో జరిగిన ఒక అధ్యయనాన్ని డేవిడ్ ప్రస్తావించారు. ఆ అధ్యయనంలో భాగంగా సైంటిస్టులు వందలాది మంది గోళ్లకు చిన్న కొలత టేపులను అతికించి కొన్ని సంవత్సరాల పాటు వాటి పెరుగుదలను ట్రాక్ చేశారు. 30 సంవత్సరాల ఏజ్ నుండి వారపు వేలుగోళ్ల పెరుగుదల రేటు సంవత్సరానికి 0.5 శాతం తగ్గిందని సైంటిస్టులు కనుగొన్నారు. గోళ్లు దీని కంటే వేగంగా పెరుగుతుంటే, మీ వయస్సులో ఉన్న ఇతర వ్యక్తుల కంటే మీరు వాటిని తరచుగా కత్తిరించాల్సి వస్తే మీరు సగటు కంటే నెమ్మదిగా వృద్ధాప్యం చెందుతున్నారనడానికి ఇది సంకేతం కావచ్చు అని అధ్యయన పరిశోధకులు సూచించారు. తన గోర్లు వాటి పెరుగుదలలో మందగమనం చెందుతున్నాయా లేదా అనే దానిపై తాను శ్రద్ధ వహిస్తానని, తన గోళ్లను కత్తిరించుకోవాల్సిన ప్రతిసారీ తాను ఎంత తరచుగా తన గోళ్లను కత్తిరించుకున్నానని అని ఆలోచిస్తూ ఉంటానని డేవిడ్ తెలిపారు. మన వయసు పెరిగే కొద్దీ రక్త ప్రసరణ మందగించడం వల్ల వయస్సు గోళ్ల పెరుగుదలను ప్రభావితం చేస్తుందని,అంటే గోళ్లకు పెరుగుదలకు ఆజ్యం పోసే పోషకాలు తక్కువగా లభిస్తాయని తెలిపారు. దీనికి అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయన్నారు. తీసుకునే ఆహారం, గోళ్ల లోపాలు ఉన్నవారిలో గోళ్ల పెరుగుదల నెమ్మదిగా ఉండటం వంటివి ఉంటాయి. వేలి గోళ్లు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కీలకమైన సంకేతంగా కూడా ఉండవచ్చన్నారు. వృద్ధులలో గోళ్లపై గట్లు ఏర్పడటం సర్వసాధారణం, ఎందుకంటే అవి వృద్ధాప్యానికి సాధారణ సంకేతం, కొత్త కణాల ఉత్పత్తి మందగించడం వల్ల ఇవి సంభవిస్తాయి. అయితే యువతలో అవి అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతంగా కూడా ఉండవచ్చు. గవదబిళ్ళలు, మధుమేహం, హైపర్‌పారాథైరాయిడిజం వంటి ఆరోగ్య సమస్యలకు ఇది సంకేతం అవొచ్చని నిపుణులు కూడా చెబుతున్నారు.

## ఇడ్లీ,దోశ, పూరీ వద్దు..ఓ కప్పు పొద్దున్నే ఇది తింటే ఏ రోగాలు రావు,ఎలా చేయాలంటే



ఈ రోజుల్లో ఏది ఉన్నా లేకున్నా ఆరోగ్యం ఉంటే చాలు రా బాబు అనుకుంటున్నారు అంతా. అందుకే చాలామంది ఏది పడితే అది తినకుండా ఆరోగ్యకరమైన ఫుడ్ నే తింటున్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆరోగ్యంగా ఉండటానికి అవి తినండి, ఇవి తినండి అని ప్రజలకు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఫుడ్ అంటే అందరికీ గుర్తుకొచ్చేది మిల్లెట్స్. ఎండాకాలం ఆల్రెడీ స్టార్ట్ అయ్యింది. వేసవిలో చలువచేసి నీరసం రాకుండా రోజంతా యాక్టివ్ గా ఆరోగ్యంగాఉండడానికి ఉదయాన్నే ఒకకప్పు రాగులతో చేసిన రైస్ తినాల్సిందే. అయితే దీనిని ఇంట్లో తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రాగులతో బ్రేక్ ఫాస్ట్ చేయడానికి కావాల్సిన పదార్థాలు రాగులు పెసరపప్పు నీళ్లు ఉప్పు పచ్చిమిర్చి జీలకర్ర ఇంగువ జీడిపప్పు మిరియాలు జీడిపప్పు

తయారీ విధానం -ముందుగా 1 టీగ్లాసు రాగులను శుభ్రంగా కడిగా రాత్రంతా నానబెట్టుకోవాలి. -తర్వాత 1 కప్పు పెసరప్పుని కలుపుతూ ఆయిల్ లేకుండా మంచి వాసన వచ్చేదాకా వేయించి పక్కనపెట్టాలి. చల్లారిన తర్వాత వీటిని నీళ్లు పోసి 1 గంటపాటు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద గిన్నె పెట్టి 8 గ్లాసుల నీళ్లు పోసి నీళ్లు కొంచెం వేడయ్యాక అందులో నానబెట్టిన రాగులను వేయాలి. -రాగులు సగం ఉడికిన తర్వాత అందులో వేయించి నానబెట్టిన పెసరపప్పు వేసి కలిపి నెమ్మదిగా ఉడకనివ్వాలి. -ఉడికి దగ్గరపడిన తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. -రాగులు, పెసరపప్పు ఉడికిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి పక్కపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో గుప్పెడు జీడిపప్పు, పావు టీస్పూన్ జీలకర్ర, 1 స్పూన్ కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు, రెండు పచ్చిమిర్చి చీలికలు, సన్నగా కట్ చేసిన 1 స్పూన్ అల్లం ముక్కలు,పావు స్పూన్ ఇంగువ, కరివేపాకు వేసి వేయించుకోవాలి. -తర్వాత ఈ తిరగమాతను రాగులు, పెసరపప్పుతో చేసిన మిశ్రమంలో వేసి కలిపితే తినడానికి రెడీ.

తెలుగు వంటలు

## చిలకలూరిపేట స్పెషల్ స్వీట్ రెసిపి.. వేళ్లు కూడా జుర్రుకొని తింటారు,ఎలా చేయాలంటే



పాలతాళికలు ఎప్పుడైనా తిన్నారా? తెలుగు రాష్ట్రాలలోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా పండుగల సమయంలో వీటిని ఎక్కువగా ఇళ్లల్లో చేస్తుంటారు. వినాయకచవితి సందర్భంగా ప్రత్యేకంగా దీనిని ఇంట్లో చేస్తారు. చిలకలూరిపేట, కోనసీయ ఏరియాల్లో అయితే దాదాపు ప్రతి ఇంట్లో దీనిని చేస్తుంటారు. వీటి టేస్ట్ ఒక్కసారి తింటే జన్మలో మర్చిపోరు. దీనిని తయారుచేయడం కూడా చాలా ఈజీ. చాలా రుచికరంగా ఉండే పాలతాళికలను ఇంట్లోనే ఈజీగా తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పాలతాళికలు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యంపిండి యాలకలు పాలు బెల్లం సగ్గుబియ్యం నీళ్లు.

పాతతాళికలు తయారీ విధానం -పావు గ్లాస్ సగ్గు బియ్యం 1 గంటపాటు నానబెట్టుకోవాలి.

-తర్వాత ఓ బౌల్ లో రెండు గ్లాసుల బెల్లం వేసి అందులో 1 గ్లాసు నీళ్లు, నాలుగు యాలకలు వేసి కలుపి ఈ బౌల్ ని స్టవ్ మీద పెట్టి బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయాలి. ఈ పాకం పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద ఓ పాన్ పెట్టి అందులో ఒకటిన్నర గ్లాసు నీళ్లు పోసి అందులో రెండు స్పూన్ల బెల్లం, 1 స్పూన్ నెయ్యి వేసి నీళ్లు బాగా మరిగిన తర్వాత మంట తగ్గించి ఇందులో 1 గ్లాసు బియ్యం పిండి వేసి ఉండలు లేకుండా దగ్గరపడేవరకు కలిపి స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత దానిని చపాతి పిండి కలిపినట్లు కలుపుకోవాలి. -తర్వాత చేతికి ఆయిల్ తీసుకొని కొంచెం కొంచెంగా పిండి తీసుకొని తాళికలుగా(పొడవుగా తీగలా) చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో మూడు గ్లాసుల పాలు పోసి బాగా కాగిన తర్వాత అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి ఉడికించుకోవాలి. సగ్గుబియ్యం పైకి తేలితే ఉడికినట్లే. -తర్వాత అందులో తాళికలు వేసేయాలి. అసలు కలపకూడదని గుర్తుంచుకోండి. మంటలను సిమ్ లో పెట్టి 7-8 నిమిషాలు ఉడికించుకోవాలి. -ఈలోగా ఓ బౌల్ లో 1 స్పూన్ల బియ్యం పిండి, కొంచెం పాలు పోసి ఉండలు లేకుండా కలిపి ఈ మెత్తాన్ని స్టవ్ మీద ఉన్న తాళికలలో కొంచెం కొంచెంగా వేసుకోండి. 2 నిమిషాలు ఉడికించి తర్వాత స్టవ్ ఆఫ్ చేయండి. -2 నిమిషాల తర్వాత అందులో ముందుగా రెడీ చేసిన బెల్లం పాకం వేసి కలపండి. తర్వాత ఇందులో వేయించిన జీడిపప్పు, కిస్మిస్ వేసి కలపండి. అంతే పాలతాళికలు రెడీ.





## శివుడికి అత్యంత ఇష్టమైన రెసిపి

శివుడు ఆగ్న లేనిదే చీమ కూడ కదలదు అంటారు. సకల చరాచర జగత్తుకు లయకారకుడు ఆ పరమేశ్వరుడు లింగోద్భవం చెందిన పవిత్ర దినమే మహాశివరాత్రి. యావత్ సృష్టిని నడిపించే ఆ శంభుడే మాఘ మాసం బహుళ చతుర్ధశి రోజు అనంత భక్త కోటి కోసం శివలింగంగా ఆవిర్భవించిన దినం కావడంతో మహాశివరాత్రిగా పరిగణిస్తారు. ఈ ఏడాది మహాశివరాత్రిని ఫిబ్రవరి 26న జరుపుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజు శివుడు, పార్వతిదేవికి దేవాలయాలు,ఇళ్లలో నైవేద్యాలు సమర్పిస్తారు, దీనిలో తాండైని ప్రత్యేక ప్రసాదంగా సమర్పిస్తారు. మీరు కూడా ఈ మహాశివరాత్రికి మీ ఇంట్లో శివుడికి అత్యంత ఇష్టమైన తండైని తయారు చేయాలనుకుంటే ఎలా చేయాలో ఇక్కడ చూడండి.

తాండై తయారీకి కావాల్సిన పదార్థాలు -అరకప్పు బాదంపప్పు -2 టేబుల్ స్పూన్లు గసగసాలు -2 టేబుల్ స్పూన్లు పుచ్చకాయ గింజలు -2 టేబుల్ స్పూన్లు సోంపు గింజలు -8-10 నల్ల మిరియాలు -6-8 ఏలకులు -10-12 కుంకుమపువ్వు రేకులు -2 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్ లేదా ఎండిన గులాబీ రేకులు - అర కప్పు చక్కెర -1 లీటరు పాలు -అరకప్పు కప్పు చల్లటి నీరు -8-10 జీడిపప్పు,పిస్తాపప్పులు తాండై

తయారీవిధానం -ముందుగా బాదం, గసగసాలు, బాదం, సోంపు, నల్ల మిరియాలు, ఏలకులను నీటిలో 4-5 గంటలు నానబెట్టండి. -తర్వాత వీటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేయాలి. -ఈ పేస్ట్‌ను ఒక పెద్ద పాత్రలో పోసి ఇందులో చల్లటి నీరు పోసి బాగా ఫిల్టర్ చేయండి. -ఇప్పుడు అందులో పాలు, చక్కెర, రోజ్ వాటర్ కలపండి. పైన కుంకుమపువ్వు వేసి తాండై 1-2 గంటలు ఫ్రిజ్‌లో చల్లబరచండి. -గ్లాసులో తాండై పోసి..తరిగిన జీడిపప్పు, పిస్తాపప్పులతో అలంకరించి సర్వ్ చేయాలి. -ఈ మహాశివరాత్రిక మహాదేవునికి ఇష్టమైన ప్రసాదం తాండైని తయారు చేసి దానిని ఈశ్వరుడికి సమర్పించి,తర్వాత ప్రసాదంగా మీరు స్వీకరించండి.

# సినిమా న్యూస్



## గ్లామర్ డోస్ పెంచేసిన కృతి సనన్.. బ్లాక్ అవుట్ ఫిట్ లో మరింత హీట్ పెంచుతూ!



అసలే సమ్మర్.. సూర్య భగవానుడి భగభగ మంటలకు ప్రజలు అల్లాడిపోతుంటే .. హీరోయిన్లు కూడా ఆ వేడిని మరింత పెంచడానికి సెగలు పుట్టించేలా ఔట్ ఫిట్స్ ధరిస్తూ సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఒకరి తర్వాత ఒకరు.. ఒకరితో ఒకరు పోటీపడుతూ గ్లామర్ విందు వడ్డిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు . ఇక సోషల్ మీడియా వాడకం ఎప్పుడైతే పెరిగిపోయిందో అటు చిన్న పిల్లల్ని మొదలుకొని పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్ లేనిదే గడవని రోజులు . అలాంటి ఈ సమయంలో హీరోయిన్స్ కూడా తమ అందాలను ఎరగా వేసి క్యాష్ చేసుకుంటున్నారు అనే వార్తలు ఎప్పటికప్పుడు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలా అందాలతో మరింత హీట్ పెంచుతూ బ్లాక్ అవుట్ ఫిట్ లో సెగలు పుట్టించే ప్రయత్నం చేసింది కృతి సనన్. విభిన్నమైన ఫోజులు ఇస్తూ సెగలు పుట్టించేలా ఫోటోలకు పంచుకుంది. బ్లాక్ అవుట్ ఫిట్ లో కృతి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. లెదర్ మెటీరియల్ ను తలపించేలా బ్లాక్ డ్రెస్ ధరించిన ఈమె తన అవుట్ ఫిట్ ను మరింత అందంగా మార్చుకుంది. హుందాగా ఫోటోలకు ఫోజులిస్తూ మెస్మరైజ్ చేసింది. మరికొన్ని ఫోటోలలో రొమాంటిక్ గా ఫోజులిస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అలా మొత్తానికైతే కృతి తాజాగా షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలోకి రాకముందు పెద్ద పెద్ద కంపెనీల కమర్షియల్ యాడ్స్ లలో నటించిన ఈమె.. తొలిసారి తెలుగులో మహేష్ బాబు హీరోగా వచ్చిన 1: నేనొక్కడినే అనే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ప్రముఖ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇక ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తన అందం , హైట్ తో అందర్నీ ఆకట్టుకున్న కృతి సనన్.. హిందీలో జాకీ ష్రాఫ్ వారసుడు టైగర్ ష్రాఫ్ తో హీరోపంతి సినిమాలో నటించి హిందీ రంగ ప్రవేశం చేసిం.ది ఇక తర్వాత ఆది పురుష్ సినిమాలో సీత పాత్ర పోషించి.. ఇటు తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించింది కృతి సనన్. హిందీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె తాజాగా కాక్ టెయిల్ 2 సినిమాలో నటిస్తోంది. రష్మిక మందన్నతో కలిసి నటిస్తోంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తుంది ఈ చిన్నది.. మరి ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

## స్టార్ హీరో సినిమాతో సమీరా రెడ్డి కంబ్యాక్!



ఒకప్పుడు టాలీవుడ్‌లో గ్లామర్ – నటనతో కుర్రకారును ఉర్రూతలూగించిన నటి సమీరా రెడ్డి. సుదీర్ఘ విరామం తర్వాత మళ్ళీ వెండితెరపై మెరిసేందుకు సిద్ధమవుతోంది. మెగాస్టార్ చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలతో నటించిన సమీరా పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైంది. తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం సమీరా ఓ క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా టాలీవుడ్‌లోకి గ్రాండ్ రీ-ఎంట్రీ ఇస్తోంది. సెకండ్ ఇన్నింగ్స్ కోసం ఓ స్టార్ హీరో సినిమాను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు ముగిశాని తెలిసింది.ఇందులో ఆమె ఓ కీలకమైన పాత్రలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిసింది. గతంలో కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్‌గా అలరించిన సమీరా ఇప్పుడు వయస్సు , అనుభవానికి తగ్గట్టుగా ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటుంది. ఈ సినిమా ఆమె కెరీర్‌లో ఓ మలుపుగా నిలుస్తుందని భావిస్తుంది. సినిమాలకు దూరంగా ఉన్న సమయంలో సమీరా రెడ్డి సోషల్ మీడియా ద్వారా అభిమానులకు నిరంతరం టచ్‌లోనే ఉంది. బాడీ పాజిటివిటీ, మాతృత్వం , ఫిట్‌నెస్ పై సమీరా పంచుకున్న వీడియోలు నెటిజన్లను ఎంతో ఆకట్టుకుంది. సెలబ్రిటీ హోదాను పక్కన పెట్టి వాస్తవ పరిస్థితులను ధైర్యంగా పంచుకోవడంతో ఆమెకు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. ఇప్పుడు నేరుగా వెండితెరపై ఆమెను చూడబోతున్నామన్న వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సాధారణంగా సీనియర్ హీరోయిన్లు రీ-ఎంట్రీ ఇస్తున్నప్పుడు ఎలాంటి పాత్రలు చేస్తారనే ఆసక్తి అందరిలోనూ ఉంటుంది. సమీరా రెడ్డి కూడా పేరు కోసం కాకుండా కథలో ప్రాముఖ్యత ఉన్న పాత్ర అయితేనే నటించాలని నిర్ణయిం చుకుందిట. అందుకే ఓ స్టార్ హీరో ప్రాజెక్ట్ కావడంతో పాటు అందులో తన పాత్రకున్న వెయిటేజీని బట్టి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో తనలోని నటిని మరోసారి కొత్తగా ఆవిష్కరించుకోబోతుంది. సమీరా రెడ్డి రాకతో టాలీవుడ్‌లో సీనియర్ నటీమణుల జోరు మళ్ళీ పెరగనుంది. ఇప్పటికే పలువురు కథానాయికలు సెకండ్ ఇన్నింగ్స్‌లో దిగ్విజయంగా రాణిస్తున్నారు. ఈనేపథ్యంలో సమీరా కూడా అదే బాటలో సక్సెస్ సాధించాలని అభిమానులు ఆశీస్తున్నారుఉ. అయితే సమీరా రెడ్డి నటిస్తున్న ఆ స్టార్ హీరో సినిమా ఏది? అందులో ఆమె పాత్ర ఎలా ఉండ బోతోంది? అనే వివరాలు త్వరలోనే అధికారికంగా బయటకు రానున్నాయి.

## సందీప్ వంగ కల నిజమైంది, కానీ..!



ఇండస్ట్రీలో ఉన్న ప్రతి నటుడికి డ్రీమ్ రోల్, ప్రతి దర్శకుడికి డ్రీమ్ ప్రాజెక్ట్ అనేది ఉంటుంది. చాలా మంది హీరోలకు, హీరోయిన్స్‌కి, తమ డ్రీమ్ రోల్ చేసే అవకాశం రాదు, ఇక చాలా తక్కు మంది దర్శకులు మాత్రమే తమ డ్రీమ్ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించిన దాఖలాలు ఉన్నాయి. ప్రతి దర్శకుడికి ఉన్నట్లుగానే ప్రముఖ దర్శకుడు సందీప్ వంగకి సైతం డ్రీమ్ ప్రాజెక్ట్ ఉంది. గతంలో ఒక ఇంటర్వ్యూలో సందీప్ వంగ తన డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ తనకు ఎంతో ఇష్టమైన మైఖేల్ జాక్సన్ బయోపిక్‌ను తీయాలని కోరుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. ఆ బయోపిక్ తీస్తే తానంత అదృష్టవంతుడు మరొకరు ఉండరు అన్నట్లుగా కూడా ఆయన మాట్లాడారు. అంతే కాకుండా మైఖేల్ జాక్సన్ బయోపిక్ తీసే అవకాశం వస్తే అంతకు మించిన సంతోషం తన జీవితంలో ఉండదు అని కూడా ఆ ఇంటర్వ్యూలో సందీప్ వంగ చెప్పుకొచ్చాడు. సందీప్ వంగ గత కొన్ని సంవత్సరాలుగా మైఖేల్ జాక్సన్ బయోపిక్ తీయాలని కలలు కంటున్నాడు. సందీప్ వంగ కలల్లో ఉండగానే మైఖేల్ జాక్సన్ బయోపిక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నేడు మైఖేల్ టైటిల్ తో మైఖేల్ జాక్సన్ బయోపిక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మైఖేల్ జాక్సన్ కుటుంబ సభ్యుల నుంచి ఈ ప్రాజెక్ట్ వచ్చింది. అంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మైఖేల్ జాక్సన్ పాత్రను ఆయన మేనల్లుడు జాఫర్ జాక్సన్ పోషించాడు. ఇప్పటికే వచ్చిన పోస్టర్స్, ట్రైలర్‌లు సినిమాపై అంచనాలు పెంచారు. ప్రపంచ వ్యాప్తంగా మైఖేల్ ను అభిమానించే వారు. అయితే ఆయన చనిపోయి దాదాపు 20 ఏళ్లు అవుతున్న కారణంగా ఇప్పుడు ఆయన బయోపిక్ ను జనాలు చూస్తారా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ అనుమానాలు పటాపంచలు చేస్తూ అత్యధికంగా అడ్వాన్స్ బుకింగ్ నమోదు అయ్యింది. ఇండియాలోనే మైఖేల్ మూవీకి లక్షకు పైగా టికెట్లు అడ్వాన్స్ బుకింగ్ కావడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. కేవలం ఇంగ్లీష్ వర్షన్ మాత్రమే ఇండియాలోనూ స్క్రీనింగ్ అవుతోంది. ఇంగ్లీష్ లోనూ చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి కనబర్చారు అంటే ఆయన క్రేజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన జీవితాన్ని అంతా తెలిసిన వారు సినిమాగా తీస్తే బాగుంటుంది అనే ఉద్దేశంతో చాలా మంది ఫిల్మ్ మేకర్స్ ఆసక్తి ఉన్నప్పటికీ దూరంగా ఉంటూ వచ్చారు. ఇప్పుడు అంటోయిన్ ఫుక్వా దర్శకత్వంలో సినిమా రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మైఖేల్ చిన్నప్పటి నుంచి పెద్ద అయ్యే వరకు ఏం జరిగింది, ఎలా జరిగింది. ఆయన క్రేజ్ ఎలా పెరిగింది. ఆయన షో లకు వచ్చే రెస్పాన్స్ అన్నింటిని కూడా సినిమాలో చక్కగా చూపించారు అంటూ ప్రివ్యూ టాక్ వచ్చింది. మైఖేల్ సినిమా విడుదల నేపథ్యంలో సందీప్ వంగ డ్రీమ్ ప్రాజెక్ట్ గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.

అర్జున్ రెడ్డి, యానిమల్ వంటి సినిమాలతో సందీప్ రెడ్డి వంగ దర్శకుడిగా పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకున్నాడు. అలాంటి దర్శకుడు మైఖేల్ జాక్సన్ కథతో హిందీలో సినిమా తీసి ఉంటే కచ్చితంగా బాలీవుడ్‌తో పాటు, ఇతర ఇండియన్ భాషల్లో మంచి స్పందన వచ్చి ఉండేది. హాలీవుడ్‌లోనూ సినిమా గురించి చర్చ జరిగి ఉండేది.

## అలియా భట్ కూతురు డాక్టర్..యాక్టర్ కాదు!



కపూర్ ఖాందాన్ వారసురాలు అంటే కచ్చితంగా వెండితెరపై నటిగానే అడుగుపెడుతుందని అందరూ భావిస్తారు. ఆ కుటుంబంలో తరం మారినా నటనపై ఉన్న మక్కువ మాత్రం తగ్గలేదు. అయితే అలియా భట్ మాత్రం తన కుమార్తె విషయంలో చాలా భిన్నంగా ఆలోచిస్తున్నారు. తన కుమార్తె నటి కావాలని తాను కోరుకోవడం లేదని ఆమె చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా అలియా భట్ మనసులోని మాటను బయటపెట్టింది.– రాహా ఒక గొప్ప అథ్లెట్ లేదా క్రీడాకారిణి కావాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాహాలో చురుకుదనం, క్వాలిటీలను చూస్తుంటే క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని అలియా భావిస్తున్నారు. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో వారసులను చిన్నప్పటి నుండి గ్లామర్ ప్రపంచానికి అలవాటు చేస్తారు. కానీ అలియా మాత్రం తన కూతురు మైదానంలో చెమట చిందిస్తూ దేశానికి పేరు తీసుకురావాలని కోరుకోవడం విశేషం. నిజానికి కపూర్ కుటుంబంలో ఇతర రంగాల్లో స్థిరపడిన వారు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. పృథ్వీరాజ్ కపూర్ నుండి నేటి రణబీర్ వరకు అందరూ నటననే వృత్తిగా ఎంచుకున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma